# నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి

● నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ టౌన్, డిసెంబర్ 15 : రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందించి వ్యవసాయ విజ్ఞానంపై అవగాహన కల్పించే విధంగా డీలర్లకు అవగాహన నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో రైతు వేదికలో విత్తన డీలర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఎరువులు, విత్తనాల డీలర్లు తప్పనిసరిగా లైసెన్సులు పొంది ఉండాలని, డిప్లొమా చేసిన వారికి లైసెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. విత్తన డీలర్లు అన్ని రికార్డులను స్టాక్ రిజిస్టర్‌లో పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. రైతులకు అవసరమయ్యే ఎరువులు, విత్తనాలు డిమాండ్ ఉన్న వాటినే గుర్తించి అధికారులకు ఎప్పటికప్పుడు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ అంజిప్రసాద్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

CHANGE OF NAME

★I, PULLURU VIGNESH S/o. VISHWANATHAM (Old Name) R/o. H.No. 2-125,Main Road, Vill&Mdl: Tandur, Dist:Mancherial, TS. I have Changed My Surname to PULLURI VIGNESH , S/o. VISHWANATHAM (New Name)
NTK-0000

పాస్‌పోర్ట్ పోయినది

నేను గోవింద్ జాదవ్ తండ్రి: పంతులు జాదవ్, ఇ.నెం.7-8/3, గ్రా॥ బిర్లాగోంది మం: బోథ్, జి: నిర్మల్, తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. M2827508 సంవత్సరము క్రితము మా యొక్క పాత ఇల్లు నుండి కొత్త ఇంటికి మారేక్రమంలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.
Cell:99895 52422

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

## వ్యవసాయ ఆధారిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● హైదరాబాద్ ఈఈఐ డైరెక్టర్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి ● బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో కొనసాగుతున్న శిక్షణ



మాట్లాడుతున్న డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 15: రైతులు వ్యవసాయ ఆధారిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ ఈఈఐ డైరెక్టర్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో ఐదు రోజుల చేపల పెంపకం, విలువ ఆధారిత ఉత్పత్తుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రైతులనుద్దేశించి మాట్లాడారు. గ్రామీణ రైతులు కేవలం వ్యవసాయం పైనే ఆధారపడకుండా మత్స్య విభాగంపై కూడా దృష్టి పెట్టి చేపలు, రొయ్యల పచ్చళ్ల వంటి విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అదనపు ఆదాయాన్ని పొంది ఆర్థికంగా నిలదొక్కుకోవాలని కోరారు. అనంతరం రైతులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ టీ సత్యనారాయణ, ఎంపీపీ జీ శ్రీనివాస్ కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ కే శివకృష్ణ, ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఈఈఐ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష, కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియా సుగంధి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ సతీశ్, తిర్యాణి ఏవో తిరుమలే, రైతులు పాల్గొన్నారు.

## ఎస్టీపీపీ ఎస్‌ఈకి జాతీయ అవార్డు

జైపూర్, డిసెంబర్ 15: జైపూర్ సింగరేణి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న ఎం ప్రభాకర్‌రావు శుక్రవారం కోల్ ఇండియా ప్రొడక్టివిటి అవార్డు అందుకున్నారు. విద్యుత్ ఉత్పత్తిలో సాంకేతికతను ఉపయోగించినందుకుగాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. కోల్ ఇండియా వారు కర్ణాటక రాష్ట్రంలోని బెంగూళూరులో ఉన్న బీఎంఎస్ యూనివర్సిటీలో ఈ నెల15వ తేదీ నుంచి 17 వరకు 65వ జాతీయ, 7వ అంతర్జాతీయ ఉత్పత్తి ఉత్పాదకతకు సంబంధించి సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాలు నిర్వహిస్తున్న మొదటి రోజునే కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ జాదవ్ చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకున్నారు. విద్యుత్ ఉత్పత్తిలో సాంకేతికతను ఉపయోగించి అత్యుత్తమ ఉత్పత్తి, ఉత్పాదకతను మెరుగుపరిచినందుకు ఈ అవార్డులకు ఎంపిక చేశారు. బొగ్గు, విద్యు త్ ఉత్పత్తి ఇండస్ట్రీయల్ ఇంజినీరింగ్‌లో ప్రభాకర్‌రావు రెండు దశాబ్దాలుగా విశేష కృషి చేస్తున్నారు. అవార్డుకు ఎంపికైన ప్రభాకర్‌రావును సింగరేణి యాజమాన్యం, ఎస్టీపీపీ ఉన్నతాధికారులు అభినందించారు.



కర్ణాటక సీఎస్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ప్రభాకర్‌రావు

## నిర్మల్ అదనపు కలెక్టర్‌గా ఫయాజ్ అహ్మద్

నిర్మల్ టౌన్, డిసెంబర్15: నిర్మల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఫయాజ్ అహ్మద్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. నిర్మల్ జిల్లాలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పనిచేసిన హేమంత్ బోర్కడే ఎనిమిది నెలల క్రితమే ఆసిఫాబాద్‌కు కలెక్టర్‌గా ఉద్యోగోన్నతిపై వెళ్లడంతో ఇప్పటివరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పోస్టును ప్రభుత్వం భర్తీ చేయలేదు. ఇటీవల అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన 2021 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. వెంటనే విధుల్లో చేరాలని ఉత్తర్వులను పేర్కొన్నారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# భీమారం అటవీ ప్రాంతంలో టేకు దుంగలు..

భీమారం, డిసెంబర్ 15 : టేకు చెట్లను అక్రమంగా నరికి తరలించేందుకు సిద్ధం చేసిన దుంగలు భీమారం అటవీ ప్రాంతంలో శుక్రవారం కనిపించాయి. రంపాలతో పాటు, చెట్లను కోసే మిషన్లను ఉపయోగించి టేకు దుంగలను నరికినట్లు ఆనవాళ్లున్నాయి. కొంత కాలంగా స్మగ్లర్లు భీమారం అటవీ ప్రాంతంలో టేకు వృక్షాలను నరికి వాటిని ఎత్తుకెళ్తున్నట్లు తెలిసింది. అర్కపల్లి, భీమారం, ఎల్కేశ్వరం ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో టేకు చెట్లను నరికివేశారు. ఈ దుంగలు భీమారం అటవీ ప్రాంతంలో కనిపించాయి. కొన్ని రోజులుగా ఈ వ్యవహారం నడుస్తున్నదని, లక్షల విలువైన అటవీ సంపదను దోచుకెళ్తున్నారని, స్మగ్లర్లపై చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను మండల ప్రజలు కోరారు.


భీమారం అటవీ ప్రాంతంలో టేకు దుంగలు

## అటవీ ప్రాంతంలో తనిఖీలు ముమ్మరం..

● టేకు చెట్ల నరికివేత కథనానికి స్పందించిన అటవీశాఖ ఉన్నత అధికారులు

భీమారం, డిసెంబర్ 15 : భీమారం అటవీ ప్రాంతంలో అటవీ శాఖ ఉన్నత అధికారులు స్పెషల్ స్క్వాడ్‌తో శుక్రవారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహించారు. ఈ నెల 14న 'భీమారం టేకు వనంలో టేకు చెట్ల నరికివేత' అనే కథనం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఉన్నత శాఖ అధికారులు మంచిర్యాల ఎఫ్‌ఆర్వో రత్నాకర్ రావు ఆధ్వర్యంలో స్పెషల్ స్క్వాడ్ తో అటవీ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. అర్కపల్లి పరిధిలో ఎన్ని టేకు చెట్లను నరికివేతకు గురయ్యాయని వివరాలు సేకరించారు. సెక్షన్ అధికారి రామకృష్ణ, బీట్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ తనిఖీల్లో డిప్యూటీ రేంజర్ సంతోష్, తదితరులున్నారు.

## మహాలక్ష్మి సరే..మా ఊరికి బస్సు లేవి..?

● ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని నిర్మల్, సోన్ మండలాల్లోని పలు గ్రామాల మహిళల వినతి

సోన్, డిసెంబర్ 15 : పూజారి కరుణించినా... దేవుడు కరుణించలేడన్న సామెతకు మహాలక్ష్మి పథకం అడ్డం పడుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం తమకు కూడా కల్పించాలని నిర్మల్ డిపో పరిధిలోని నిర్మల్, సోన్ మండలంలోని పలు గ్రామాల మహిళలు కోరుతున్నారు. నిర్మల్ మండలంలోని మేడిపెల్లి, అనంతపేట్, నీలాయిపేట్, న్యూపోచంపాడ్, భాగ్యనగర్, ముజ్గి, చిట్యాల్, కౌట్ల(కె), అక్కాపూర్, ముఠాపూర్, వెంకటాపూర్, సోన్ మండలంలోని వెల్మల్ బొప్పారం, కూచన్‌పెల్లి, జాఫ్రాపూర్, సంగంపేట్, తదితర గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. అయిదేళ్ల క్రితం ప్రైవేట్ ఆటోలు నడుస్తున్నాయని సాకుగా చూపి ఆర్టీసీ అధికారులు బస్సులను రద్దు చేశారు. వీరంతా నిర్మల్‌కు చేరుకోవాలంటే ప్రతిరోజూ వచ్చిపోయేందుకు కి రూ. 50-100 వరకు ప్రయాణ ఖర్చవుతున్నాయి. దీంతో ఆర్టీసీ బస్సు నడిపితే ఈ చార్జీలు భారం దక్కుతుందని మహిళలు ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నిర్మల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన మహేశ్వర్‌రెడ్డి కౌట్ల(కె), సిద్ధులకుంట, లోకల్ వెల్మల్ గ్రామాలకు బస్సును నడుపాలని డీఎంను కోరగా రెండు రోజుల క్రితం బస్సు సర్వీసును ప్రారంభించారు. నడిపెల్లి, అనంతపేట్, నీలాయిపేట్, భాగ్యనగర్, వెల్మల్ బొప్పారం, ముజ్గి, తదితర గ్రామాల ప్రజలు రూట్లో బస్సులు నడుపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## మా ఊరిలో ఇథనాల్ పరిశ్రమ వద్దు

● జాతీయ రహదారిపై రైతుల ఆందోళన


దిలావర్‌పూర్ జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

దిలావర్‌పూర్ డిసెంబర్ 15 : పచ్చని పంట భూముల్లో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేసి తమ పొట్ట కొట్టవద్దని కోరుతూ శుక్రవారం మండల కేంద్రమైన దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామానికి చెందిన వందలాది మంది రైతులు నిర్మల్ బైంసా 61వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు రోడ్డుపై గంటల తరబడి బైఠాయించడంతో రెండు వైపులా కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి. నిర్మల్ సీఐ పోలీసులతో అక్కడికి చేరుకొని రాస్తారోకో విరమించాలని కోరగా కలెక్టర్ వచ్చి హామీ ఇవ్వాలని తేల్చిచెప్పారు. పోలీసులు ఎంతచెప్పినా వినక పోవడంతో వారిని రోడ్డుపై నుంచి బలవంతంగా పక్కకు తరలించారు. పరిశ్రమను తరలించాలని లేదంటే పరిశ్రమ పనులకు అడ్డుకుంటామని రైతులు, నాయకులు హెచ్చరించారు.

## గర్భిణి మృతి

తిర్యాణి, డిసెంబర్15 : మండలంలోని పంగిడిమాధర పంచాయతీ పరిధిలోని మార్కగూడ గ్రామానికి చెందిన నిండు గర్భిణి ఆత్రం సక్రుబాయి(32) మెరుగైన వైద్యం అందక శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సక్రుబాయికి పురిటినొప్పులు మొదలయ్యాయి. దీంతో వెంటనే అవ్వాల్ అంబులెన్స్ ద్వారా తిర్యాణి మండలకేంద్రంలోని 30 పడకల దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెల్లంపల్లి ప్రభుత్వ దవఖానకు తీసుకెళ్లాలని వైద్యుడు హర్షవర్ధన్ తెలిపారు. పరిస్థితి విషమంగా మారిందని మంచిర్యాల ప్రభుత్వ దవఖానకు తరలించాలని అక్కడి వైద్యులు సూచించారు. అప్పటికే గర్భిణి మృతి చెందినట్లు మంచిర్యాల ప్రభుత్వ దవాఖాన వైద్యులు పరీక్షించి చెప్పారని తెలిపారు. మృతురాలికి భర్త వినాయకరావు,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## దొంగతనం కేసులో మూడు నెలల జైలు

వేమనపల్లి, డిసెంబర్ 15 : మండలంలోని కల్మలపేట గ్రామానికి చెందిన సల్పాల శ్రీనివాస్‌కు బెల్లంపల్లి కోర్టు జడ్జి ముకేశ్ మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. మూడు నెలల క్రితం కల్మలపేటలో రాజేందర్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగతనం జరిగింది. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి శ్రీనివాస్ అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. నేరం రుజువు కావడంతో జడ్జి మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు చెప్పారు.